# డాక్టర్ మస్తాన్ సాహెబ్‌కు ఉత్తమ పురస్కారం

**గ్రామీణమంగళగిరి, న్యూస్‌టుడే:** ఎన్నారై ఆసుపత్రి ఎనస్థీషియా విభాగాధిపతి డాక్టర్ మస్తాన్ సాహెబ్‌కు సౌత్ జోన్ ఇండియన్ సొసైటీ ఆఫ్ ఎనస్థీషియాలజిస్ట్స్ ఉత్తమ పురస్కారం లభించింది. ఈనెల 11 నుంచి 13 వరకూ హైదరాబాద్‌లో ఎనస్థీషియాలజిస్ట్స్ సమావేశాలు జరిగాయి. మన రాష్ట్రంతో పాటు కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల నుంచి 1500 మంది ఈ సమావేశాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రయివేటు వైద్యకళాశాలలు, కార్పొరేట్ ఆసుపత్రుల నుంచి 200 పత్రాలు అందజేశారు. వీటిలో డాక్టర్ మస్తాన్ సాహెబ్ సమర్పించిన పత్రానికి ఉత్తమ పురస్కారం దక్కింది. కేంద్ర మానవ వనరులశాఖ మంత్రి డి.పురంధరీశ్వరి నుంచి ఈ అవార్డును మస్తాన్ సాహెబ్ అందుకున్నారు. డాక్టర్ మస్తాన్ సాహెబ్‌కు ఈ పురస్కారం దక్కడం పట్ల ఎన్నారై అకాడమీ డీన్ డాక్టర్ కె.అంజిరెడ్డి అభినందించారు.




**పురందేశ్వరి నుంచి అవార్డు అందుకుంటున్న మస్తాన్ సాహెబ్**